JAYABHERIDAILY.COM

తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి I శనివారం 30-08-2025
Medchal - Malkajgiri I Saturday 30-08-2025

jayabherinews

సంపుటి : 02 I సంచిక : 95 I పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 95 I Pages : 8 I ₹: 5

"పిల్లలను దత్తత తీసుకోవాలని నా మనసులు చాలా కాలం నుంచి ఉంది. ఐవీఎఫ్ ఫెయిల్ అయిన రోజు దత్తత కోసం అప్లికేషన్ పెట్టుకున్నాం. అప్పుడే ఓ పాపను సెలక్ట్ చేసుకున్నాం. సరోగసికి ఎందుకు వెళ్లాల్సి వచ్చిందంటే.. గర్భం దాల్చి పిల్లల్ని కడుపున మోయడం నాకు ఇష్టం లేదు. అందుకే ఈ పద్ధతిని ఎంచుకున్నాం. సరోగసి కోసం ఎంచుకున్న మహిళకు వారానికి ఒకసారి డబ్బు చెల్లించేవాళ్లం. ఆమె భర్తకు కూడా డబ్బులు ఇచ్చాం. చాలా ఖర్చు చేశాం. ఆ డబ్బుతో ఆమె పెద్ద ఇల్లు తీసుకుంది. మరోసారి ఘనంగా పెళ్లి చేసుకుంది" అంటూ చెప్పుకొచ్చింది. సన్ని లియోన్ నటుడు డెనియల్ వెబర్ ను 2011లో పెళ్లి చేసుకుంది. వీరు 2017లో నిషా అనే రెండేళ్ల పాపను దత్తత తీసుకున్నారు. 2018లో సరోగసి ద్వారా నోవా, ఆషర్ అనే ఇద్దరు అబ్బాయిలకు తల్లిదండ్రులుగా మారారు.



## వానలొస్తాయి.. జాగ్రత్త...

### తెలంగాణలో ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్..



**జయభేరి, హైదరాబాద్, అమరావతి, ఆగస్టు 29 :**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి తీరం దాటినా తెలుగు రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏపీలో నేడు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయి. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ గురువారం రాత్రి తెలిపారు. ముఖ్యంగా వినాయక నిమజ్జన సమయంలో నదీ, కాలువలు, చెరువుల వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా పాటించాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్నాయి కనుక వరద నీటిలో ఈతకు వెళ్ళడం, స్నానాలకు వెళ్లడం లాంటివి చేయకూడదని హెచ్చరించారు.

ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా, గోదావరి నదులకి వరద ఉధృతంగా వచ్చి చేరుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గురువారం రాత్రి ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ప్రవాహం ఇన్,ఔట్ ఫ్లో 4.43లక్షల క్యూసెక్కులు ఉండగా, మొదటి హెచ్చరిక కొనసాగుతోంది. తెలంగాణలో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 38.6అడుగులు ఉందని తెలిపారు. ధవళేశ్వరం వద్ద ఇన్ ఫ్లో 5.31,

...మిగతాది 2 లో

## ప్రపంచం అంతా భారత్‌పైనే ఆశలు పెట్టుకుంది

- భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ
- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోంది
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**జయభేరి, న్యూ ఢిల్లీ, ఆగస్టు 29 :**

భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని జపాన్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టోక్యో లో ఇండియాజపాన్ ఎకనామిక్ ఫోరం లో పాల్గొని ప్రసంగించారు. ప్రపంచం అంతా భారత్‌పైనే ఆశలు పెట్టుకుందని, విదేశీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడం పెరిగిందని అన్నారు. పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా రెట్టింపు అవుతున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా భారత్‌జపాన్



భాగస్వామ్యాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. భారత్ అభివృద్ధిలో జపాన్ కీలక భాగస్వామి అని అన్నారు. 'ప్రపంచం కేవలం భారతదేశాన్ని మాత్రమే చూడటం లేదు. భారత్‌పై ఆశలు పెట్టుకుంది.

...మిగతాది 2 లో

## నేతాజీ అస్తికలు తెప్పించండి

**జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 29 :**

స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అస్థికలను భారతదేశానికి తీసుకురావాలని ఆయన కుమార్తె అనితా బోస్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆమె ఈ అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన వయసు మీద పడుతున్నందున, ఈ సమస్యకు త్వరగా ఒక ముగింపు పలకాలని ఆమె విన్నవించారు. ప్రస్తుతం జర్మనీలో నివసిస్తున్న 82 ఏళ్ల అనితా బోస్ ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తే, తన తండ్రి అస్థికలను స్వదేశానికి తీసుకురావాలని కచ్చితంగా కోరతానని ఆమె స్పష్టం చేశారు. "గతంలో పీవీ నరసింహారావు ప్రభుత్వం నా తండ్రి అస్థికలను తీసుకురావడానికి ప్రయత్నించింది. ఆ ప్రయత్నాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వం కొనసాగించాలి. నా వయసు రీత్యా ఈ విషయం నాకు మరింత అత్యవసరంగా మారింది" అని ఆమె భావోద్వేగంగా అన్నారు." ఈ సమస్యకు ఒక ముగింపు కావాలని నేను కోరుకుంటున్నాను. ఈ బాధ్యతను నా కొడుక్కి వారసత్వంగా ఇవ్వాలని నేను అనుకోవడం లేదు" అని అనితా బోస్ చెప్పారు. ఇది కేవలం తన వ్యక్తిగత విషయం కాదని, తన తండ్రి యావత్ దేశానికి చెందిన వ్యక్తి అని ఆమె గుర్తుచేశారు. 1945 ఆగస్టు 18న తైవాన్‌లో జరిగిన విమాన



ప్రమాదంలో నేతాజీ మరణించినట్లు పలు జాతీయ, అంతర్జాతీయ విచారణలు నిర్ధారించాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన, అక్కడి సైనిక ఆసుపత్రిలో కన్నుమూశారని నివేదికలు తెలిపాయి. ఆయన అస్థికలను జపాన్‌లోని టోక్యోలో ఉన్న రెంకోజీ బౌద్ధ ఆలయంలోని ఒక కలశంలో భద్రపరిచినట్లు బలంగా విశ్వసిస్తున్నారు.

## ప్రకృతి ప్రకోపాన్ని తగ్గించలేమా...

...మిగతాది 2 లో



## విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్

పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన విద్యా బోధన, బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కాలేజీల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని చెప్పారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగుపడటంతో పాటు లోటుపాట్లను అరికట్టవచ్చని అన్నారు.

**జయభేరి, హైదరాబాద్ :**

ICCC లో ముఖ్యమంత్రి విద్యా శాఖలపై సమీక్షించారు. విద్యా శాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ నిర్మాణాల నాణ్యత ప్రమాణాలు, నిర్మాణ పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనానికి గానూ ఒకే విభాగం కింద ఉండాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ (EWIDC) కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల నిర్మాణాలు కొనసాగాలని ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలి. ఈ విషయంలో ఎలాంటి అలసత్వం చూపొద్దు.

తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలి. వాటిపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలి. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలి. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు

...మిగతాది 2 లో

## హాప్ ఆన్ హాప్ ఆఫ్ బస్సులను ప్రారంభించిన ముఖ్యమంత్రి

- ఆర్కే బీచ్ నుంచి తొట్ల కొండ వరకూ బీచ్ రోడ్ లో ప్రయాణించనున్న పర్యాటక బస్సులు
- విశాఖ బీచ్ రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సులను జెండా ఊపి ప్రారంభించిన సీఎం
- మొత్తం 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు
- హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులో ప్రజాప్రతినిధులతో కలిసి ప్రయాణించిన సీఎం చంద్రబాబు
- ఆర్కే బీచ్ నుంచి బీచ్ రోడ్డు మీదుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయాణం
- పర్యాటకులకు అభివాదం చేస్తూ డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులో ప్రయాణించిన సీఎం




**జయభేరి, విశాఖపట్నం :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖలో హాప్ ఆన్ హాప్ ఆఫ్ బస్సులను ప్రారంభించారు. విశాఖ బీచ్ రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్

...మిగతాది 2 లో

## 87.97కు పడిపోయిన రూపాయి

**జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 29:**

భారతదేశ ఆర్థిక వృద్ధి, కార్పొరేట్ ఆదాయాలపై 50 శాతం అమెరికా సుంకాల ప్రభావంపై ఉద్రిక్తత మధ్య భారత రూపాయి యూఎస్ డాలర్‌తో పోలిస్తే 87.97కి పడిపోయింది. ఇది ఆల్‌టైమ్ కనిష్టం. ఈ వారం నుండి అమలు చేయనున్న కొత్త US సుంకాల కారణంగా భారత కరెన్సీ ఒత్తిడిలో ఉంది. అయితే ఫిబ్రవరిలో దాని మునుపటి ఆల్‌టైమ్ కనిష్ట స్థాయి 87.9563 ను అధిగమించి, డాలర్‌తో పోలిస్తే కరెన్సీ 0.4 శాతం తగ్గి 87.9763 కు చేరుకుంది.ఈ సంవత్సరం స్థానిక ఈక్విటీల నుండి నిరంతరం విదేశీ ఉపసంహరణల కారణంగా రూపాయి ఆసియాలో అత్యంత చెత్త పనితీరు కనబరిచిన కరెన్సీగా నిలిచింది. వస్త్రాలు, పాదరక్షలు, ఆభరణాలు వంటి ఎగుమతిఆధారిత పరిశ్రమలను లక్ష్యంగా చేసుకుని యూఎస్ సుంకాలను ప్రధానంగా పెంచారు. అయితే అమెరికా సుంకాలను తట్టుకొని నిలబడుతూ.. తమ రైతుల, వ్యాపారలను రక్షించుకుంటామని ఇప్పటికే ప్రధాని మోదీ ప్రకటించారు. కాగా, రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తుండటంతోనే

...మిగతాది 2 లో



▶▶ మొదటిపేజీ తరువాయి

## ఫేషియల్ రికగ్నేషన్

వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలి. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## హాప్ ఆన్ హాప్ ఆఫ్ బస్సులను ప్రారంభించిన ముఖ్యమంత్రి

బస్సులు మొత్తం 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్నాయి. చంద్రబాబు మాట్లాడుతూ 24 గంటల పాటు ప్రయాణించేలా టికెట్ ఛార్జీని రూ.500 పెట్టారు. అయితే పర్యాటకుల సౌలభ్యం కోసం సగం మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుంది. రూ.250 రూపాయలకే 24 గంటల పాటు టికెట్టును వర్తింపచేసేలా ఆదేశాలు ఇస్తున్నామన్నారు. పర్యాటకులంతా పర్యావరణ హితంగా వ్యవహరించాలి. మన తీరప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలి. ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షించేలా ఈ బీచ్ లు నిర్వహించేందుకు పౌరులు సహకరించాలి. విశాఖను రాజధాని చేస్తామని గత పాలకులు చెబితే అవసరం లేదని మీరు తీర్పిచ్చారు. రోడ్లపై గుంతలు పెట్టిన పాలకులు వాటిల్లోనే కొట్టుకు పోయారు. విశాఖను ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్ గా ఎదగబోతోంది. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ వేస్తారు. ఈ కేబుల్ ద్వారా విశాఖతో మిగతా ప్రపంచం అనుసంధానం అవుతుంది. భారత్ కే టెక్నాలజీ హబ్ గా విశాఖ ఎదుగుతుంది. మహిళలకు సురక్షితమైన నగరంగా విశాఖ ఎంపికైంది. ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నై నగరాలతో పోటీ పడుతోంది. విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారింది.. ఇది మనం అంతా గర్వపడే అంశమని అన్నారు.

## వానలొస్తాయి.. జాగ్రత్త...

ఔట్ ఫ్లో 5.30 లక్షల క్యూసెక్కులు ఉండగా, శనివారం ఉదయం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి, ఆదివారంలోపు దాదాపు రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద ప్రవాహం చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు.వాయుగుండం ఒడిశాలో తీరం దాటినా దాని ప్రభావం ఉత్తర తెలంగాణలో స్పష్టంగా కనిపిస్తోంది. నేతెలంగాణలో పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. మిగతా జిల్లాల్లో తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వానలు పడతాయని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, నిర్మల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ ముగియనుంది.దక్షిణ తెలంగాణ జిల్లాల్లో పలుచోట్ల వాతావరణం పొడిగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్, నల్గొండ, హైదరాబాద్ జిల్లాల్లో నేడు కొన్నిచోట్ల తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ప్రజలు అధికారుల ప్రకటించే వర్ష సూచనలు, జాగ్రత్తలు పాటించాలి. క్లౌడ్ బరస్ట్, ఫ్లాష్ ఫ్లడ్స్ లాంటి ప్రమాదం లేదు. దాంతో భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన ప్రాంతాలు ఇప్పుడిప్పుడే జల దిగ్బంధం నుంచి బయట పడుతున్నాయి. కొన్నిచోట్ల రోడ్డు మార్గం రాకపోకలు పునరుద్ధరించారు. నిర్మల్ సహా పలు ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రం హైదరాబాద్‌కు బస్సు సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి.

## ప్రపంచం అంతా భారత్‌పైనే ఆశలు పెట్టుకుంది

భారత అభివృద్ధి ప్రయాణంలో జపాన్ కీలక పాత్ర పోషించింది. మెట్రో రైళ్ల నుంచి సెమీకండక్టర్లు, స్టార్టప్‌లు.. ఇలా అనేక రంగాల్లో తోడ్పాటు అందించింది. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయి' అని ప్రధాని చెప్పుకొచ్చారు. భారత్‌లో ఆర్థిక, రాజకీయ స్థిరత్వం నెలకొందని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు.భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని వివరించారు. ప్రభుత్వ పరంగా పారదర్శకమైన విధానాలను అవలంభిస్తున్నట్లు చెప్పారు. భారత్ మార్కెట్లు భారీ రాబడిని అందిస్తున్నాయని, తమకు బలమైన బ్యాంకింగ్ రంగం, 700 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయని వివరించారు. అణుశక్తి, గ్రీన్ ఎనర్జీ, ఆటోసెక్టార్‌లో రెండు దేశాలు మరింత కలిసికట్టుగా పనిచేయాలని మోదీ సూచించారు.

## 87.97కు పడిపోయిన రూపాయి

భారత్‌పై భారీ సుంకాలు విధించినట్లు అమెరికా చెబుతోంది. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేయడం ఆపితేనే సుంకాలు తొలగిస్తామని ఇప్పటికే ట్రంప్ భారత్‌ను హెచ్చరించారు. ట్రంప్ వార్నింగ్‌ను ఏ మాత్రం లెక్కచేయని ప్రధాని మోదీ, రష్యాతో వాణిజ్యం కొనసాగుతుందని ప్రకటించారు. మరి ఈ క్రమంలో రుపాయి విలువ రికార్డు స్థాయికి పడిపోయింది. మరి దీని నుంచి భారత రుపాయి ఎలా కొలుకుంటుందో చూడాలి.

## శ్రీవారి సేవలో హీరోయిన్ ఐశ్వర్య రాజేష్



✍ జయభేరి, తిరుమల:

తిరుమల శ్రీవారిని ప్రముఖ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ దర్శించుకున్నారు కుటుంబ సమేతంగా ఈరోజు ఉదయం నైవేద్య విరామ సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు .ఈ మేరకు ఆమెకు ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో తీర్థప్రసాదాలు అందజేశారు.. దర్శనం అనంతరం ఆలయం వెలుపల ఐశ్వర్య రాజేష్ ను చూసేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు. ఆమెతో సెల్ఫీలు దిగారు..

# ప్రకృతి ప్రకోపాన్ని తగ్గించలేమా...

**ప్రకృతి సంకేతాలను నిర్లక్ష్యం చేసినా, నిర్లిప్తంగా మెదిలినా, భక్తి శ్రద్ధ, గౌరవాలను విస్మరించినా అనర్థాలు తప్పవనే చర్చలు కొత్త కాదు. కానీ నూరేళ్ళకో, 30 ఏళ్లకో ఇంతటి వరద విశ్వరూపాన్ని చూశామని బురద ఎండిపోయే దాకా కొన్ని దినాలు చెప్పుకొని అంతటితో వదిలేస్తే, మరలా తీరని వరదల నష్టం సంభవించదనే హామీని ఎవరూ ఇవ్వలేరు. సముద్ర జలాలు లేని తెలంగాణ వరద జలాలతో శోక సంద్రమైం ది. కామారెడ్డిలో మొదటి అంతస్తు భవనాలను వరద నీరు ముంచేయడం ఏమిటీ? కామా, ఫుల్ స్టాప్ లేని వరదలు ఏ ప్రదేశాన్నయినా ఎప్పుడైనా తీవ్ర ఉధృతితో కబళించొచ్చనే సంకేతాలేనా? అనేవి విస్మ యి ప్రశ్నలుగా మిగిలిపోతున్నాయి. ఈ ప్రశ్నలకు అనేక జవాబులు, విశ్లేషణలు, కారణాలు, వాదనలు రకరకాలుగా పోటెత్తుతున్నాయి.**



కామారెడ్డి, మెదక్, ములు గు సహా అనేక చోట్ల వరద గాయం 360 డిగ్రీల్లో మామూలుగా లేదు. ఎక్కడికక్కడ మానవ స్వార్థాలు, తప్పిదాలకు తోడులో పభూయిష్ట విధానాలు స్ఫురణకు రావొ చ్చు. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా రెండు రోజుల్లోనే సాధారణ వర్షపా తా నికి అనేక రెట్లు అధికంగా కుండపోత కురిసింది. అది గణాంకాల్లో 60 సెంటీ మీట ర్ల మేర అయినప్పుడు ఎవరేం చేస్తారనే నిట్టూర్పులూ పారొచ్చు. నీటి కోసం రా ష్ట్రాల మధ్యరా జుకున్న వివాదాల ధ్వని వినిపిస్తుండగానే.. ఎటుచూసినా అదే నీరు ఏరులై పారి నేలను, ఆస్తులను, పంటలను ముంచెత్తడం చూస్తున్నాం. ఉదాహరణకు మనం బండిని సరిగ్గా నడిపిస్తే అది మన ల్ని క్షేమంగా గమ్యానికి చేరుస్తుంది. అయి తే అదే బండిని సక్రమంగా నడపకుండా, విచక్షణకు తిలోదకాలు ఇచ్చి ఇష్టారీతిన వాడేస్తే ఏదో ఒక ఘడియలో మొరాయిస్తుంది.

సకాలంలో చేర్చాల్సిన చోటుకు చే ర్చకపోగా, ఆ బండిని తిరిగి మనమే మో యాల్సి వస్తుంది. వర్షం, వరదల నిర్వహణపై మనకు సోయి ఎలా ఉండాలనేది చె ప్పేందుకు ఈచిన్న థియరీచాలు.ప్రకృతి సంకేతాలను నిర్లక్ష్యం చేసినా, నిర్లిప్తంగా మెదిలినా, భక్తి శ్రద్ధ, గౌరవాలను విస్మరించినా అనర్థాలు తప్పవనే చర్చలు కొత్త కాదు. కానీ 30 ఏళ్లకో, నూరేళ్లకో ఇంతటి వరద విశ్వరూపాన్ని చూశామని బురద ఎండిపోయే దాకా కొన్ని దినాలు చెప్పుకొని అంతటితో వదిలేస్తే, మరలా తీరని వరదల నష్టం సంభవించదనే హామీని ఎవరూ ఇవ్వలేరు.

తాత్కాలిక, సమీప, దీర్ఘకాలిక ప్రణాళికల యుక్తి కచ్చితంగా ఉండాలి.పాలకులు, ప్రతిపక్షాల పరస్పర నింద లు వేసుకోవడం చూస్తూనే ఉంటాం. వారి మాటల కుండపోతలకు తక్కువేం ఉండదు. పదేళ్ళలో వారేం చేశారంటే.. ఎక్కువ కాలం పాలించిన, ఇపుడూ పాలన చేస్తున్న వారిదే పాపం అనే సారాంశంగా మాటకు మాట పోటెత్తుతుంది. ఈ రొటీన్ తీరుకు నీరొదిలి.. నీళ్లను కాపాడటానికి అదే సమయంలో ఇలాంటి గండాలు పునరావృతం కాకుండా ఉపాయాలు యోచించాలి.మ న పాలకుల విధానాలు భలే ఉంటాయి.

రూ.వేల కోట్లతో కొత్త ప్రాజెక్టుల కట్టడంపై చూపించినంత ఆసక్తి.. ఇప్పటికే ఉన్నవాటి నిర్వహణ కోసం వెచ్చించడానికి మాత్రం మనసు రాదు. వందకు పైగా సంవత్సరాల చరిత్ర ఉన్న పోచారం డ్యామ్‌ను ఈసారి అత్యధిక వరద ముంచెత్తింది. సు మారు 1.82 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నట్టు ఓ అంచనా.

ఇలాంటి జలాశయాల పటిష్టానికి మాత్రం నాయకులు ముందుకు రారు. మరో పక్షం రోజుల్లో వర్షాకాలం ము గుస్తుందనగా వరదలు కొత్త దారులను వెతుక్కోవడం చూస్తున్నాం. తెలంగాణలో గడిచిన 48 గంటల్లో ఆయా చోట్ల 200 మి.మీ. నుంచి 440 మి.మీ. వరకు వర్షపాతం నమోదైనట్లు తెలుస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎగువ మానేరు జలాశయం సామర్థ్యం సుమారు 2 టీఎంసీలు. అలాంటి ప్రాజెక్టులకు సరిపడా ఎన్నో టీఎంసీల నీరు దారి తప్పి వృథా అవడమే కాకుండా అనేక కష్టనష్టాలను చుట్టు ముట్టించింది.రాష్ట్రంలో గడిచిన రెండు రోజుల్లో మొత్తంగా సగటున 29.1 మి. మీ. వర్షపాతం రికార్డయింది. ఆగస్టు 21 నుంచి 27 వరకు వారం రోజుల్లో చాలా జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షం నమోదైంది. ఆగస్టు సాధారణ సగటు వర్షపాతం సుమారు 210 మి.మీ. (ఒక నెల మొత్తం) కాగా.. గత రెండు రోజుల్లో కురిసిన వర్షం చూసుకుంటే దాదాపు 34 రె ట్లు ఎక్కువగా ఉంది. కామారెడ్డి, మెదక్, ములుగు జిల్లాల్లో 200 నుంచి 400 మి. మీ. వరకు పెద్ద మొత్తంలో వర్షం కురిసింది.ఇది సాధారణంతో పోలిస్తే 10 రెట్లు ఎక్కువ. కామారెడ్డి జిల్లాలో బుధవారం ఆర్గొండలో 418.3 మి.మీ., రాజంపేటలో 440. 5 మి.మీ. వర్షం, కామారెడ్డి టౌన్‌లో 308. 5 మి.మీ, భిక్‌నూర్‌లో 238 మి.మీ., లింగంపేటలో 120.3 మి. మీ., టెక్మాల్‌లో 183.3 మి.మీ., హవేలీఘనపూర్‌లో 316 మి.మీ. వర్షపాతం నమో దైంది.

ఇది కచ్చితంగా సాధారణ వర్షాలు మాత్రం కావు. గత కొన్ని రోజులుగా మే ఘ విస్ఫోటం అనే పదం ఎక్కువగా వినిపిస్తుంది. రెండు నుంచి 4 గంటల్లో ఒకే ప్రాంతంలో అధిక వర్షపాతం నమోదవ్వడాన్ని మేఘ విస్ఫోటం అని పిలుస్తారు. ఇలాంటివి ప్రకృతి వైపరీత్యాల వల్లే ఎక్కువగా సంభవిస్తున్నాయి.బెంగాల్ బేలో ఏర్పడిన సైక్లోనిక్ స ర్క్యులేషన్ కారణంగా తెలంగాణలో ఈ పరిస్థితి ఉత్పన్నమైంది. నివాస ప్రాం తాలు, రవాణా మార్గాలు, రైల్వే లైన్లు, కాలువల గుండా తీవ్ర వరదలు సంభవించాయి. అనేక నివాసాలు, వాహనాలు, రోడ్లు, పంటలు, సామాజిక ఆస్తులు ప్రభావితమయ్యాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎ ఫ్ సహాయక బృందాలు కాపాడటం లో నిమగ్నమయ్యాయి.విపరీత వర్షాలు వ చ్చిన సమయంలో సమాజానికి ఇబ్బంది లేకుండా, అలాగే వరద నీరు వృథా కా కుండా ఆ నీటిని ఒడిసిపట్టుకునే ఉపాయాలపై నిరంతరం దృష్టి ఉంచాలి.

నాలా ల పునరుద్ధరణ, కాలువల్లో వ్యర్థాలు, ఆక్రమణల తొలగింపు వంటి సంస్కరణలతో జల ప్రవాహాలను సులభం చేయాలి. రాజధాని మొదలు చిట్ట చివరి టౌనూ, మం డలం వరకూ ఆసాంతం ప్రకృతి ధర్మానికి అనుగుణంగా ప్రణాళికా యుక్తి కావాలి.



## సీఎస్ ఆర్ పేరుతోనూ.. ఆక్రమణలు...

✍ జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 29:

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ముసుగులో వందల కోట్ల విలువైన ప్రభుత్వ చెరువును అక్రమంగా మిం గేసి, తమ ప్రైవేట్ వెంచర్‌కు అందంగా మా ర్చేసుకుంది ప్రణీత్ ప్రణవ్ రియల్ ఎస్టేట్ సంస్థ. గాగిలాపూర్ గ్రామ పరిధిలోని చారిత్రక ఉస్మాన్‌కుంట చెరు వు ఇప్పుడు 'ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ లేక్'గా నామకరణం చేయబడి, ఆ సంస్థ నిర్మిస్తున్న విల్లాల సముదాయానికి ప్రత్యేక ఆస్తిగా ప్రచా రం అవుతోంది. అధికారుల అండదండలతో జ రుగుతున్న ఈ అక్రమంపై స్థానికంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.చెరువు అభివృద్ధి పేరుతో ప్రభు త్వం నుంచి అనుమతులు పొందిన ప్రణీత్ ప్రణవ్, దానిని తమ సొంత ఆస్తి గా మార్చేసుకుంది. చెరువు కట్ట ఎత్తు పెం చడం, చుట్టూ గ్రీనరీ, లైటింగ్, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట వస్తువులు వంటి పనులకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, ఈ సంస్థకు చెరువుపై ఎటువంటి లీగల్ రైట్స్ లేవని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది.

అయినప్పటికీ, ప్రణీత్ ప్రణవ్ సంస్థ తమ విల్లాలను విక్రయించే క్రమంలో, ఈ చెరువు తమ ప్రాజెక్ట్‌లో అంతర్భాగమని, కేవలం తమ కొనుగోలుదారు లకు మాత్రమే దీనిపై ప్రత్యేక హక్కులు ఉంటాయని బహిరంగంగా ప్రచారం చేస్తోం ది. ఇది నిబంధనలకు విరుద్ధం.ఒకప్పుడు స్థానికులందరికీ అందుబాటు లో ఉన్న ఉస్మాన్‌కుంట చెరువు, ఇప్పుడు 'ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ లేక్'గా మారి, కేవలం ప్రణీత్ ప్రణవ్ విల్లాల నివాసితులకు మాత్రమే పరిమితం కావడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువును అభివృద్ధి చేయడం మంచిదే అయినా, దానిని ప్రైవేట్ ఆస్తిగా మార్చి స్థానికులకు దూరం చేయడం అన్యాయమని వారు మం డిపడుతున్నారు.

ఇది కేవలం తమ ప్రాజెక్ట్ విల్లాలను విక్రయించుకునేందుకు ఆ సంస్థ పన్నుతున్న పన్నాగం అని ఆవేదన చెందుతున్నారు.వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నా, అధికార యం త్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రణీ త్ ప్రణవ్ సంస్థ మామూళ్ల మత్తులో అధికారులను ముంచెత్తుతోందని, అందుకే ప్రభు త్వ భూములు ప్రైవేట్ పరం అవుతున్నాయ ని ఆరోపణలున్నాయి.

ఈ వ్యవహారంపై ప్ర భుత్వం తక్షణమే జోక్యం చేసుకొని, చెరువు ను కాపాడాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం గాగిల్లాపూర్ గ్రామంలోని సర్వేనంబర్లు 201పి నుంచి 212పి వరకు విస్తరించి ఉన్న సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో 'వెంకట ప్రణీత్ డెవలపర్స్'.. 'ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్' పేరిట విల్లాల సముదాయాన్ని నిర్మిస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్ మధ్యలోనే 8 ఎకరాల 13 గుంటల విస్తీర్ణంలో మహమ్మద్ ఉస్మాన్‌కుంట చెరువు ఉంది. తమ విల్లాల అమ్మకాలను పెంచుకునేందుకు, కొనుగోలుదారులను ఆకట్టుకునేందుకు ప్రణీత్ ప్రణవ్ సంస్థ సీఎస్ఆర పథకాన్ని ఒక పాచికగా వాడుకుంది.రెవెన్యూ రికార్డుల ప్రకారం.. ఉస్మాన్‌కుంట చెరువు భూమి వివిధ వ్యక్తుల పేరుపైన పట్టా భూమిగా నమోదై ఉంది.

నీరు లేని సమయంలో మాత్రమే పట్టాదారులకు సాగు చేసుకునే హక్కు ఉంటుంది తప్ప, మిగిలిన సమయంలో వారికి ఎటువంటి హక్కులు ఉండవు. అయితే ప్రణీత్ ప్రణవ్ సంస్థ సర్వే నంబర్లు 201, 22, 23, 204, 205తో పాటు ఫీడర్ ఛానల్, సర్ఫేస్ ఛానల్, బఫర్ జోన్ ప్రాంతాలను కలుపుకొని మొత్తం 9 ఎకరాల 32 గుంటల చెరువు స్థలాన్ని తమ అధీనంలోకి తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి.

## స్మితకు ఏమైంది.. 6 నెలల లాంగ్ లీవ్



✍ జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 29:

కెసిఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చినప్పుడు.. తెలంగాణలో ముఖ్యంగా సీఎంవోలో స్మిత సబర్వాల్ చక్రం తిప్పారు. మిషన్ భగీరథ ప్రత్యేక అధికారిగా ఆమె రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు. అప్పట్లో ఒకానొక సందర్భంలో ఆమె నెక్స్ టు సీఎం గా ఉండేవారు. ఈమెతో పాటు ప్రియాంక వర్గీస్ అనే మహిళ అధికారిణి కూడా అత్యంత కీలకంగా వ్యవహరించేవారు. స్మితా సబర్వాల్ ను కించపరుస్తూ ఓ మ్యాగజిన్ అడ్డగోలుగా కార్టూన్ ప్రచురించినప్పుడు.. లీగల్ నోటీసులు పంపించారు. అయితే ఈ కేసు విచారణకు స్మిత సబర్వాల్ ఏకంగా ప్రభుత్వ సొమ్మును ఉపయోగించారు. దీనినిబట్టి అప్పటి ప్రభుత్వంలో ఆమె స్థాయి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.రేవంత్ ముఖ్యమంత్రి అయిన తర్వాత స్మితను పక్కన పెట్టారు. ప్రాధాన్యం లేని పోస్టు కట్టబెట్టారు. అయితే పలు సందర్భాల్లో స్మిత తన అసంతృప్తిని పరోక్షంగా వ్యక్తం చేస్తూనే ఉన్నారు. రేవంత్ ప్రభుత్వం కొలువుదీరిన తొలి రోజుల్లో కీలకమైన ఫైల్స్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్మిత సహకరించలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. పైగా కల్లబొల్లి కబుర్లు చెప్పారని కొంతమంది మంత్రులు వ్యాఖ్యానించడం విశేషం.. అప్రధాన్య పోస్ట్ కేటాయించిన తర్వాత స్మిత ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు చేయడం మొదలుపెట్టారు. వాటిని సహజంగానే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ప్రధానంగా ప్రచారం చేయడం మొదలుపెట్టింది. ఇది కొద్ది రోజుల వరకు విజయవంతంగా నడిచింది. ఆ తర్వాత ప్రభుత్వం సీరియస్ గా దృష్టి సారించడంతో స్మిత తన దూకుడు తగ్గించుకోవలసి వచ్చింది. అయితే ఇప్పుడు స్మిత వార్తల్లో వ్యక్తిగా నిలిచారు.. ఆమె ఒక సెల్ఫీ వీడియోలో తన ఆవేదనను వ్యక్తం చేశారు..స్మిత సబర్వాల్ ప్రస్తుతం లాంగ్ లీవ్ లో ఉన్నారు. ప్రభుత్వం ఆమెకు చైల్డ్ కేర్ లీవ్స్ మంజూరు చేసింది. ఆగస్టు ఒకటి నుంచి వచ్చే ఏడాది జనవరి 31 వరకు ఆమె సెలవులో ఉంటారు. ఆమె ధమనులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. ఆమెకు వచ్చిన వ్యాధిని వెర్టెబ్రల్ ఆర్టిరీ డిసెక్షన్ అని పిలుస్తారు. ఈ వ్యాధి సోకిన వారికి వెన్నుపూస ధమని తీవ్రంగా ప్రభావితం అవుతుంది. మెదడు, వెన్నెముకకు ఆక్సిజన్ సరఫరా చేసే ఈ ధమనిలో మూడు కణజాల పొరలలో ఒకటి లేదా రెండు చీలిపోతాయి. అందువల్ల రక్త ప్రవాహం ప్రభావితమవుతుంది. ఆక్సిజన్ కూడా మెదడుకు సరిగ్గా ఉండదు. వెన్నెముక కూడా ప్రభావితమవుతుంది. ఇది ప్రాణాంతక సమస్యలకు దారితీస్తుంది. అరుదైన సందర్భాల్లో ప్రాణాలు కూడా పోవచ్చు. ప్రస్తుతం ఈ వ్యాధికి స్మిత సబర్వాల్ చికిత్స తీసుకుంటున్నారు.." ఇది చాలా నొప్పితో కూడుకున్న ప్రక్రియ. కొన్ని నెలలుగా నేను ఈ వ్యాధితో బాధపడుతున్నాను. చికిత్స పూర్తి అయిన తర్వాత నేను మళ్ళీ బలంగా రూపాంతరం చెందుతానని" సెల్ఫీ వీడియోలో స్మిత తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్మిత సెల్ఫీ వీడియో నేపథ్యంలో నెట్టింట రకరకాల చర్చలు జరుగుతున్నాయి.

# ప్రజలకు అందించిన సేవలు గుర్తుంటాయి

- జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు పదవీవిరమణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి

**జయభేరి, మేడ్చల్ :**





మన విధి నిర్వహణలో మనం చేయగలిగినంత మంచి, సహాయం ప్రజలకు చేయాలని అందులో భాగంగానే జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు తన పదవి విరమణరోజు కూడా తన వంతుగా సైక్లింగ్ లో బాలికలు రాణించాలనే సదుద్దేశ్యంతో వారికి సైకిళ్లు ఇప్పించాలని ఫైల్ పెట్టి అనుమతి పొందినారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమావేశ మందిరంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డిలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు ను శాలువ, పూల బొకెతో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు 35 సంవత్సరాల సుదీర్ఘా ప్రయాణం చేసి తన కేరీర్ ను విజయవంతం చేసుకొని మిగిలిన ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు దాదాపు 14 జిల్లాలలో తన సేవలను అందించారన్నారు. ప్రతి ఉద్యోగి తన సర్వీసు కాలంలో తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరితో గౌరవంగా మాట్లాడుతూ వారి సమస్యల ను పరిష్కించేందుకు తనవంతు సహకారాన్ని అందించాలన్నారు. మనం వెనక్కి తిరిగి చూసుకుంటే మనం సంపాదించుకున్న పేరు, మంచితనం కనపడాలని కలెక్టర్ అన్నారు. పదవి విరమణ అనంతరం గోపాల్ రావు తన కుటుంబానికి, తన వ్యక్తిగతంగా సమయం కేటాయించి ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కలెక్టర్ కోరుకున్నారు. ముందుగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శ్రీ మేజర్ ధ్యాన్ చంద్ హాకీ లెజెండ్ జయంతిని పురస్కరించుకొని ఆయన ఫోటోకు జిల్లా కలెక్టర్ పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా మైనారిటి అధికారి కాంతమ్మ, డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరీ, బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి,సివిల్ సప్లై డిఎం సుగుణబాయి, అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎఓరాంమోహన్, ఎల్డిఎం శివప్రసాద్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

**జయభేరి, కాప్రా :**

హెచ్ బి కాలనీ కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వారు వేలం వేయుటకు నిర్ణయం తీసుకొని ముందస్తు జాగ్రత్తగా కాలనీల సంక్షేమ సంఘాలకు కెవిఎట్ పిటిషన్ వేసి నోటీసులు ఇవ్వడం జరిగిందని, ఈ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి, ఈ కమ్యూనిటీ హాల్ ని కాపాడి జీహెచ్ఎంసీకి అప్పగించి..స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ IASని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డితో కలిసి వినతి పత్రం అందజేసిన హెచ్ బీ కాలనీ ఫేజ్ 1 అండ్ ఫేజ్ 2 కాలనీల సంక్షేమ సంఘ ప్రతినిధులు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి ఈ సమస్యపై సమగ్ర పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫేజ్ 2 అధ్యక్షులు వెంకటాచారి, ఫేజ్ 1అధ్యక్షులు శివరాంప్రసాద్, గోవిందరెడ్డి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారిని కలిసిన ధార్మిక సంఘం నాయకులు



**జయభేరి, కాప్రా :**

డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ ధార్మిక సంఘం నేతలు. ఈ సందర్భగా డా. ఏఎస్ రావు నగర్ లో గల హనుమాన్ దేవాలయంలో జరుగు నవంబర్ 2వ తేదీన జరిగే సామూహిక కోటి దీపోత్సవ పూజలు లో ముఖ్య అతిథిగా రావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, మురళి పంతులు, కృష్ణమూర్తి, నర్సింగ్ రావు, చంద్ర కుమార్, మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

- ఘట్కేసర్ తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు

**జయభేరి, మేడ్చల్ :**



రెవెన్యూ సదస్సులలో మరియు భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా సత్వరమే జారీ చేయాలని ఆయన తెలిపారు. శుక్రవారం ఘట్కేసర్ మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో మరియు భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి వాటి సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లకు ఆదేశించారు. ఘట్కేసర్ మండలం పరిధిలో పరిష్కారం కాని దరఖాస్తులను వెంటనే ప్రభుత్వానికి విన్నవించి ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. రెవెన్యూ రికార్డులను, పరిపాలన పరమైన రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కులం, లోకల్ (స్థానికత) సర్టిఫికెట్లు, ఆదాయం, ఇతరత్రా సర్టిఫికెట్ల జారీ నిమిత్తం చేసుకున్న దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశించారు. సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. పరిపాలన పరమైన ఫైళ్ళను పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో అవసరమైతే క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిర్వహించాలని అదనపు కలెక్టరు సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి ఎంఆర్ఓ ను అదనపు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. మీ సేవ ద్వారా జారీ చేసే సర్టిఫికెట్ల గురించి ఆరా తీస్తూ, సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించి ధృవీకరణలు జారీ చేయాలన్నారు. అనంతరం ఘట్కేసర్ మున్సిపల్ కమీషనర్ రాజేష్ తో కలిసి ఏదులాబాదు చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారలకు అవసరమైన సలహాలు, సూచనలు అదనపు కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహసీల్దార్రజని, డిటిరాజేందర్, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య, సర్వేయర్ రూపా, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలు పాటించని కోచింగ్ సెంటర్లు

- ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడిపిస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న కోచింగ్ సెంటర్లు
- నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు
- హాస్టల్ల పేరుతో లక్షల ఫీజులు దండుతున్న కోచింగ్ సెంటర్లు
- తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని కోచింగ్ సెంటర్లు మూసివేయాలి
- బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

**జయభేరి, దేవరకొండ :**

కొండమాల్లెపల్లిలలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ..... ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా పేద విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు అని ఆయన అన్నారు. దేవరకొండ పట్టణంలో సైనిక్,నవోదయ,గురుకుల మరియు ఇతర కోచింగ్ పేరిట హాస్టల్ అని చెప్తూ దాదాపు ఒక విద్యార్థికి లక్ష అరవై వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని కోచింగ్ సెంటర్లు మూసివేయాలి ఆయన డిమాండ్ చేశారు.

# ఇన్సిడెంట్ ఫ్రీ ఈవెంట్ గా వినాయ నిమజ్జనాన్ని జరుపుకోవాలి

- అడిషినల్ డిసిపి పురుషోత్తంతో కలిసి శామీర్ చెరువు పరిశీలన.. కలెక్టర్ మను చౌదరి

**జయభేరి, మేడ్చల్ :**



ఇన్సిడెంట్ ఫ్రీ ఈవెంట్ గా వినాయ నిమజ్జనాన్ని జరుపుకోవాలని,అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. వినాయ నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం శామీర్ పేట్ చెరువులో నిర్వహిస్తున్న ఏర్పాట్లను అడిషినల్ డిసిపి పురుషోత్తం తో కలిసి కలెక్టర్ తనిఖీ చేసారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి వారు నిర్మిస్తున్నరోడ్డును పరిశీలించి, వినాయక వాహనాల రాకపోకలకు సరిపడే విధంగా రోడ్డు నిర్మించాలని సూచించారు. చెరువులో నీటి శాతం పెరిగినందున నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా బ్యారికేడింగ్ పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. చెరువు దగ్గరరెండు పాయింట్లలో క్రేన్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, లైటింగ్, శానిటేషన్, వైద్య సదుపాయం, త్రాగునీరు, టాయిలెట్లు అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో కంటె ఎక్కువ వినాయక విగ్రహాలు నిమజ్జనం అవుతాయని అందుకనుగుణంగ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

పోలీసు, ట్రాఫిక్ బందోబస్తు, మత్య , ఫైర్ శాఖల వారు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. భక్తులు వినాయక నిమజ్జనాన్ని నిరాటంకంగా ఆనందోత్సహాలతో జరుపుకునేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహిస్తారని కలెక్టర్ అన్నారు. చెరువు పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటి అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి, అర్ అండ్ బి అధికారి శ్రీనివాస్ మూర్తి, శామీర్ పేట్ సిఐ శ్రీనాథ్, ఎస్ఐ శశివర్ధన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ మధుసూదన్, విద్యుత్తు శాఖా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు పంపిణీలో ప్రభుత్వం విఫలమైంది

- శైలజ హరినాథ్



**జయభేరి, మేడ్చల్ :**

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మేడ్చల్ బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ విమర్శించారు. శుక్రవారం మేడ్చల్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గురువారం మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో కొంత మందికే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మంజూరు చేయడాన్ని ఆమె తప్పుపట్టారు. అర్హత లేని వారికి ఇళ్ల పట్టాలు ఎలా పంపిణీ చేస్తారు. నిజంగా అర్హులైన పేద కుటుంబాలను విస్మరించడం తీవ్ర అన్యాయం అని శైలజ హరినాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలను మోసం చేస్తే ప్రజలు క్షమించరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, కనుగంటి వంశీ విజయ్, కార్యదర్శి విష్ణుమూర్తి, సాయి కుమార్, నాయకులు రాఘవ రెడ్డి, నవీన్ కుమార్, వంశీధర్ రెడ్డి, నర్సింగ్ రావు, శ్రీపాల్ రెడ్డి, వెంకటేష్, గౌలికర్ మహేష్, కేశవరెడ్డి, జాకట బాబురాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఎమ్మెల్సీ ఆర్థిక సహాయం

- పాఠశాలలో నూతన టాయిలెట్ రూములకు శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ నాయకులు
- ఆనందం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



**జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 29 :**

షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని నిడదవెల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాయిలెట్ రూములు లేవని ఆ పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో టాయిలెట్ రూముల నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక మండల నాయకులు మరియు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో టాయిలెట్ రూముల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, గ్రామస్తులు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యల పట్ల సత్వరమే స్పందించి సౌకర్యాలను ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేశంపేట బిఆర్ఎస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్ లో క్లౌడ్‌బస్ట్ తో కుంభవృష్టి

**జయభేరి, ఉత్తరాఖండ్ ఆగస్టు 29:**

ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో క్లౌడ్‌బస్ట్ తో కుంభవృష్టి కురిసింది. దీంతో భారీ స్థాయిలో అక్కడ వరద, బురద పొంగిపొర్లింది. దీని వల్ల వందల సంఖ్యలో కుటుంబాలు ఆ శిథిలాల్లో చిక్కుకున్నారు. అనేక మంది ట్రాప్ అయినట్లు శుక్రవారం అధికారులు తెలిపారు. బుస్కేదర్ తహసిల్లోని బరేత్ దుంగర్ టోక్‌తో పాటు చమోలీలోని దేవల్ ప్రాంతంపై తీవ్ర ప్రభావం పడింది.క్లౌడ్‌బస్ట్‌కు చెందిన విషయాన్ని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ కన్ఫర్మ్ చేశారు. జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన రిలీఫ్, రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టినట్లు తెలిపారు. అధికారులతో నిత్యం టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. బరేత్ దుంగర్ టోక్, దేవల్ ప్రాంతాల్లో శిథిలాల ప్రవాహంలో కొన్ని కుటుంబాలు చిక్కుకున్నట్లు సీఎం ధామి తన ప్రకటనలో తెలిపారు.కుంభవృష్టి తర్వాత ఇద్దరు అదృశ్యమైనట్లు జల్లా మెజిస్ట్రేట్ సందీప్ తివారీ తెలిపారు. డజన్ల సంఖ్యలో జంతువులు శిథిలాల్లో చిక్కుకున్నట్లు చెప్పారు. భారీ వర్షాల వల్ల అనేక చోట్ల రోడ్లను మూసివేశారు. ప్రభావిత ప్రాంతాల్లో ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేశారు.

## యూరియా సరఫరాలో ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన యూరియా కొరతకు తెరపడిందని చెప్పవచ్చు. యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు పేర్కొన్నారు. పోర్టుల నుండి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకోనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పుకొచ్చారు. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అలాగే మంత్రి తుమ్మల వరదల కారణంగా జరిగిన పంట నష్టంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిర్దిష్టమైన లెక్కలతో పంట నష్టం వివరాలు అందించాలని ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని సూచించారు. అనంతరం వరద బాధిత ప్రాంతాల కలెక్టర్లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ని సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్



జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా పరవాడ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో ఇటీవల చోటుచేసుకొన్నా విద్యార్థిని పై జరిగిన అనుచిత ప్రవర్తన పై తే28.08.2025 న గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయిపాటి శైలజ సందర్శించడం జరిగింది. సదరు బాధిత విద్యార్థినిని స్వయంగా కలిసి మాట్లాడటం జరిగింది మరియు విద్యార్థులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేసి ఇందులో భాగంగా మహిళా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ విధ్యార్ధినీ లు ఇలాంటి సంఘటనలు కాలేజీలలో లేదా తమ పరిసర ప్రాంతాలలో లేదా వేరక్కడయిన ఎదురైనప్పుడు ధైర్యముగా వుండాలనీ, చట్టాలపై అవగాహన ఉన్నట్లయితే ఎలా ఎదుర్కోవాలో తెలుస్తుందని, కావున ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తి అవగాహన కల్పించుకోవాలని తెలియజేస్తూ అలాగే మహిళా శిశు సక్షేమశాఖ ద్వారా అందించే సేవలు గురించి, ఆడపిల్లలు మరియు మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ద్వారా కల్పించబడే అవగాహన సదస్సులు గురించి క్లుప్తంగా వివరించారు. మరియు భేటీ బచావో భేటీ పడవో ప్రాముఖ్యత గురించి, మరియు బాల్య వివాహాల నిర్మూలన తద్వారా వచ్చేఫలితాలు గురించి అవగాహన కల్పించారు అలాగే మహిళలకు కానీ ఆడవాళ్లకు కానీ భద్రత విషయంలో ఏ రకమైన ఇబ్బంది కలిగిన వారికి వారి ఇబ్బందిని బట్టి ఏ ఏ డిపార్ట్మెంట్స్ ఎలాంటి సర్వీసెస్ ఇస్తున్నాయి అనే విషయాల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరవాడ డిఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఆడపిల్లలు మరియు మహిళల కోసం అందించే సేవలు గురించి అలాగే ఉమెన్ హెల్ప్ లైన్ 181 గురించి అలాగే పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ 100, 101 మరియు 1098 చైన్ లైన్ గురించి 1930 సైబర్ క్రైమ్ గురించి ఇలా ప్రతి హెల్ప్ లైన్ నెంబర్ ని చెప్తూ వాటి యొక్క ఉపయోగాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది తరువాత మహిళా కమిషన్ మెంబర్ గద్దం ఉమా మాట్లాడుతూ ఆడపిల్లలు చాలా ధైర్యంగా ఉండాలని వారికి జరిగిన ఇబ్బందులు కానీ ఆ వాంఛిత సన్నివేశాలను కానీ ధైర్యంగా ఎదుర్కోవాలని సమస్యని ప్రతిఘటించాలని వారిలో ధైర్యాన్ని నింపి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంను మహిళా శిశు సంక్షేమ శాఖ అనకాపల్లి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సూర్యలక్ష్మి లైజనింగ్ ఆఫీసుగా వ్యవహరించడం జరిగినది. సీడీపీఓ సబ్బవరం, పరవాడ సిఐ , కాలేజీ ప్రిన్సిపాల్ / డీఈఓ మద్దిలి వినోద్ బాబు , పరవాడ ఎంఆర్వో, పరవాడ సీఐ మల్లి కార్జునరావు మరియు ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొనటం జరిగింది.



## వినాయక నిమజ్జనం కొరకు పరిశీలన

జయభేరి, దేవరకొండ :

వినాయక నిమజ్జనం కొరకు కొండభీమన పల్లి చెరువు వద్ద ఏర్పాట్లు పరశీలిస్తున్న కమీషనర్ వై. సుదర్శన్, నిమజ్జనం రోజున చెరువు వద్ద మరియు పట్టణంలోని వీధులలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీరి వెంట తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, సి. ఐ. వెంకట్ రెడ్డి, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, విద్యుత్ ఏ ఈ, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాష దినోత్సవం




జయభేరి, దేవరకొండ :

మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (A) దేవరకొండలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి జయంతినీ పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. రమావత్ రవి మాట్లాడుతూ ఇతర భాషా జ్ఞానాన్ని పొంది అభివృద్ధి వైపు వెళ్లిన మాతృభాష అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ & తెలుగు శాఖ అధ్యక్షులు జి .కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, ఆంగ్ల అధ్యాపకులు డా.ఎం. ప్రభాకర్, వి.యాదయ్య, తెలుగు అధ్యాపకులు ఎ.శ్రీను తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు



జయభేరి, చందంపేట :

చందంపేట మండలంలోని జడ్పీహెచ్ఎస్ చందంపేట నందు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను అట పోటీలతో ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు Pలీలా రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా చందంపేట మండలం ఎంఈఓ పగిడిపాటి నరసింహ హాజరయ్యారు ప్రతిదినం విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని క్రీడలు విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలారాణి మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి విద్యార్థిని విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రతి దినం ఒక గంట వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు క్రీడా దినోత్సవ కార్యక్రమ నిర్వాహకులు పీడీ డా.తగుళ్ళ వెంకట్, చంద్రశేఖర్, గొవిందు కొండయ్య, జోసెఫ్ చౌదరి, రామచంద్రు, విజయ, మధు, సంధ్య రాణి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



## అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోండి




జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 29:

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల ,కళాశాల నందు 2025 26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి ఇంటర్ వరకు మిగిలిన ఖాళీలకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు మరిన్ని వివరాల కోసం పాఠశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని తెలిపారు.

## వినాయక నిమజ్జన కార్యక్రమంలో అపశృతి

❝ బాణాసంచా పేలి పలువురికి గాయాలు

జయభేరి, కడప:

బ్రహ్మంగారిమఠం మండలం రేకలగుంట పంచాయతీలోని బాగాది పల్లె గ్రామంలో జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు బాణసంచా పేలి పలువురికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన పాల కొండయ్య, జగదీష్, లోకేష్, దుక్కేష్ అని నలుగురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనంలో బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆటో కార్మికులు ఆందోళన

❝ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్



జయభేరి, పరవాడ:

పరవాడ మండలంలో లంకెలపాలెం జంక్షన్లో, పరవాడలో గురువారం ఆటో కార్మికులతో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. లంకెలపాలెం జంక్షన్ లో జాతీయ రహదారిపై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు.ఈ అనంతరం పరవాడ తాసిల్దార్ కార్యాలయం జంక్షన్లో భారీ రాస్తారోకో నిర్వహించారు. పరవాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేశారు. సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆటో కార్మికులు నిరుద్యోగులుగా ఉంటూ ప్రభుత్వం ఉపాధి కల్పించకపోయినా అనేకమంది వ్యవసాయం లాభసాటిగా లేకపోవడంతో ప్రైవేట్ ఫైనాన్స్ దగ్గర అప్పులు చేసి బ్యాంకుల దగ్గర లోన్ తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి ప్రతినెల ఫైనాన్సర్లకి కిస్తీచెల్లిస్తూ పిల్లల చదివించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది ఆటో డ్రైవర్లకు స్వయం ఉపాధి పొందుతున్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే బేరాలు తగ్గాయాని ఉపాధికి దెబ్బతింటుందని ఉచిత బస్సు ప్రయాణానికి ఆటో కార్మికులుగా మేము వ్యతిరేకం కాదని ఎన్నికల్లో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి 25000 ఇచ్చి ఆదుకోవాలని ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ పై విధించిన వాట్ వ్యాట్ తగ్గించాలని .కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన న్యాయ సహితే డ్రైవర్లకు భారీ పెనాల్టీలు జైలు శిక్షలు పిఎన్ఎస్ 106 (1)&2 సెక్షన్లు రద్దు చేయాలని పార్లమెంట్లో ఎంపీలు దీని కోసం డిమాండ్ చేయాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, ఆటో యూనియన్ సభ్యులు రమణ, నర్సింగరావు, గోపి, రవి, లంకెలపాలెం, పరవాడ, వాడ చీపురుపల్లి, గీతాంజలి నగర్, మండలంలో ఆటో స్టాండ్ లో ఉన్న కార్మికులతో భారీ ర్యాలీ నిరసన కార్యక్రమాలు జరిగాయి పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు.




## రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో సమావేశం

జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 29:

గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 లో భాగంగా తుర్కపల్లి మండలం కు చెందిన ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్లలో అభ్యంతరాలు పరిశీలించిన విషయమై అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిద్దాం

❝ హస్తం గెలుపుకు అందరికి కృషి చేయాలి

❝ కేశం పేట సభలో కార్యకర్తలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు



జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 29 :

శాసనసభ ఎన్నికల్లో నా గెలుపు కోసం కృషి చేసినట్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి గెలుపుకు కృషి చేయాలని వీర్లపల్లి శంకర్ అన్నారు. ఇప్పుడూ మిమ్మల్ని గెలిపించే బాధ్యత తీసుకుంట. ఏవైనా విభేదాలు ఉంటే వాటిని పక్కన పెట్టి విజయానికై కృషి చేద్దాం అని అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేశంపేట మండల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కేశంపేట మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపే అభ్యర్థులు విజయం సాధించే దిశగా ప్రణాళికను రూపొందిస్తామని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని చెప్పారు. నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చిన కార్యకర్తల కోసం తాను కూడా రాత్రింబవళ్లు గెలుపు కోసం కృషి చేసి మిమ్మల్ని గెలిపించే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పార్టీ ప్రణాళికా బద్ధంగా స్థానిక ఎన్నికల్లో ముందుకు సాగుతుందని సూచించారు. ఐక్యతగా సమిష్టి కృషితో విజయాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఇకపై స్థానిక సంస్థల కోసం ప్రతి ఒక్కరూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం పార్టీ ఘన విజయం సాధించాలని ఆదిశగా ప్రతి ఒక్కరు పని చేయాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, స్థానిక నాయకుడు శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అభిమాని రాజేశ్వరి పట్ల మెగాస్టార్ చిరంజీవి ఆత్మీయ స్పందన



జయభేరి, హైదరాబాద్ :

మహోన్నతమైన వ్యక్తిత్వం, యెనలేని సేవాతత్వంతో కోట్లాది మంది అభిమానుల గుండెల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించిన మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవత్వాన్ని చాటారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోని పట్టణానికి చెందిన చిరంజీవి వీరాభిమాని రాజేశ్వరి, మెగాస్టార్ ని కలవాలనే కలతో సైకిల్‌పై హైదరాబాద్‌కు సాహసోపేత ప్రయాణం మొదలుపెట్టారు. ఎన్నో శారీరక, మానసిక సవాళ్లు ఎదురైనా చిరంజీవిపై వున్న అపారమైన అభిమానమే ఆమెను విజయవంతంగా ముందుకు నడిపింది. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ చిరంజీవి, రాజేశ్వరిని హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఆమె అంకితభావానికి, తనను చేరుకోవడానికి చేసిన కృషికి చలించిపోయిన చిరు, ఒక చిరస్మరణీయ జ్ఞాపకాన్ని ఇచ్చారు. ఆ సందర్భంలో రాజేశ్వరి, మెగాస్టార్ కి రాఖీ కట్టగా, ఆమెకు ఆశీస్సులు అందించి అందమైన సాంప్రదాయ చీరను బహుమతిగా ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రధాన ఘట్టం చిరంజీవి తన మానవతా విలువలను చాటిన విధానం. రాజేశ్వరి పిల్లల విద్య కోసం, వారి భవిష్యత్ లో వెలుగునింపడం కోసం పూర్తిస్థాయి ఆర్థిక సహాయం అందించనున్నట్లు హామీ ఇచ్చారు చిరు.

## చిత్స్వరూప!

ఆ.వె. బ్రతుకు యోగమందు బరగుచు నున్నచో
అంతరంగమందు ఆత్మ తృప్తి
ధ్యాన మదియె యగును ధన్యత పొందంగ
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. నిండు దనము నుండి ఉండనీ కోర్కెలు
వలదు అహము నుండి వాంఛ లెపుడు
అహము వీడకున్న అజ్ఞాన మందురు
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. వంద వత్సరాలు పనులు చేయుచు
నుండు
మనుచు దేవుడేమొ ఆయువిచ్చె
మోహమందు చిక్కి మోసపోవగ నేల?
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. ధ్యానమందు నిద్రలోనికి జారకు
జ్ఞాన స్పృహయె లేని ధ్యానమెట్లు?
నిష్ఠగలిగి ఉన్న నిలుచును ధ్యానమ్ము
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. పరముతో నపరము పరికింపగా రెండు
విద్యలు గలవనుచు వివరముగను
తెలిసి మెలుగ వలెను ధీరులగుచు
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!



జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734

# మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు

✍ జయభేరి, దేవరకొండ :



దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం నల్గొండ దేవరకొండ ZPBHS హై స్కూల్ నుండి ర్యాలీని IPS మౌనిక మేడం అధ్యక్షుడు NVT, CI వెంకట్ రెడ్డి, ముత్యాల సర్వయ్య, శ్రీశైలం యాదవ్ సభ్యులతో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బాయ్స్ హై స్కూల్ నుండి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహం వద్దకు ర్యాలీగా వస్తు విద్యార్థులు క్రీడాకారుల ఐక్యత వర్ధిల్లాలని దేవరకొండ నియోజకవర్గానికి స్టేడియాలు కావాలని దద్దరిల్లే విధంగా నినాదాలు ఇవ్వడం జరిగినది. IAS మౌనిక మేడం అధ్యక్షుడు NVT సభ్యులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ఈరోజు ఇంత పెద్ద ఎత్తున క్రీడాకారులు ర్యాలీ నిర్వహించడం గర్వించదగ్గ విషయమని, యువత చదువులో ముందుండాలని ఇప్పుడు మనం ఏది పోగొట్టుకున్న తర్వాత సాధించలేమని మత్తు పదార్థాలకు అలవాటు పడరాదని ఇన్‌స్ట్రాగ్రామ్ యూట్యూబ్లో జాగ్రత్తగా ఉండాలని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికోసం కష్టపడాలని, తల్లిదండ్రులకు ఇబ్బంది అయ్యే విధంగా నడవరాదని అన్నారు. అధ్యక్షుడు NVT మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్క స్కూలు యజమాన్యానికి సిబ్బందికి విద్యార్థులకు వివిధ విద్యార్థి సంఘాల నాయకులకు పత్రిక విలేకరులకు, PET లకి, క్రీడాకారులకు కళాకారులకు ప్రతి ఒక్కరికి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేసినారు. దేవరకొండ లో ఇప్పటికైనా స్టేడియాలు నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, తాళ్ల సురేష్ ,సన్నీ, ముత్యాల రవి, డాన్స్ మాస్టర్ ఏడుకొండలు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కానుగుల ఆంజనేయులు, కరాటే మాస్టర్స్ చైతన్య, గోపి కాజా, ఫోటోగ్రాఫర్ నరేష్, చిత్రం వినోద్ విద్యార్థి సంఘం నాయకులు వేముల రాజు, వల్లమల్ల ఆంజనేయులు, వంగూరు వెంకటేశ్వర్లు బోడిగ వెంకటేష్ చింతపల్లి సతీష్ గౌడ్, నక్క సుజిత్ గణేష్,శివ, గంగరాజు, రాజేశ్, సౌబన్, జిమ్ మాస్టర్స్ వంశీ సాబేర్, ప్రేమిక మౌనిక నిత్య రాకేష్ జమీర్ మధు లక్ష్మణ్ క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.




## సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ లో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా Rk సేవా ఫౌండేషన్ అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మహనీయుడు మేజర్ ధ్యానచంద్ జయంతి పురస్కరించుకొని నివాళులు అర్పించి స్మరించడం జరిగింది. ఈ కార్యక్రమలో క్రీడాకారులు, విద్యార్థులు విద్యార్థినులు ఫౌండేషన్ వారు నిర్వహించిన 2K రన్ లో పాల్గొని వివిధ విభాగాలాలో గెలుపొందారు. అనంతరం Rk సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మాట్లాడుతూ నిరంతర కృషి, పట్టుదల ఉంటేనే క్రీడాలలో రానించగలరని, క్రీడలు శారీరకంగా మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉండడానికి దోహదం చేస్తాయని తెలియజేస్తూ, ఈ కార్యక్రమంకు క్రీడాకారులను ప్రోత్సహించిన కరాటే మాస్టర్ చిత్తనూరు శ్రీను,కబ్బడి కోచ్ చరణ్, PET ఉపాధ్యాయులు రాణి, వనిత, అజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అదితిగా సీనియర్ జర్నలిస్ట్ మునిని అంజి పాల్గొని 2k రన్ జెండా ఊపి క్రీడాకారులకు ఉత్సాహ పరిచారు. గెలుపొందిన వారికీ ఫౌండేషన్ అధ్యక్షులు నగదు బహుమతి అందజేసిన అనంతరం పండ్లు మరియు వాటర్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. కిరణ్ కుమార్, ఉప అధ్యక్షులు అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, మాకబుల్,కొండ ప్రేమ్ కుమార్, డాన్స్ మాస్టర్ జగన్, లక్ష్మణ్,శరత్, మల్లేష్,గుండాల వెంకట్ యాదవ్, టీ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్యాస్ చంద్ జయంతి వేడుకలు




✍ జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 29:

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో శుక్రవారం ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన అనిల్ రెడ్డి

✍ జయభేరి, గజ్వేల్, ఆగస్ట్ 29 :

వరద ప్రభావిత ప్రాంత పర్యటనలో భాగంగా మెదక్ ఎస్పీ కార్యాలయంలో ప్రభుత్వ ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడానికి విచ్చేసిన గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా యువజన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి..పంట నష్టం ,ఆస్తి నష్టం జరిగిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని,భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో వెంకటేష్ యాదవ్,నందకుమార్, శశిభూషణ్ రెడ్డి,రాజు యాదవ్ తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటి సమావేశము

✍ జయభేరి, మేడ్చల్ :



అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన పేద కుటుంబాలకు అందించేందుకు వారధులుగా ఇందిరమ్మ కమిటీలు పని చేస్తాయని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి బి.సి.కమ్యూనిటీ హాల్ లో కమిషనర్ ఆర్. వెంకట గోపాల్ ఆధ్వర్యములో ఇందిరమ్మ ఇండ్ల కమిటి సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హులు, అనర్హులు ఇందిరమ్మ ఇంటి యొక్క ఆమోదము పొందిన ఇండ్ల స్థితి గతుల గురించి చర్చించారు. అనంతరం వినాయక విగ్రహాల నిమజ్జనం వెసులుబాటు కోరకు కార్యాలయ సిబ్బందిని విడతల వారిగా నియమించడం జరిగింది. అలాగే సుతారి గూడ చెరువు మరియు నారాయణ చెరువులో గల గుర్రపు డెక్కను తొలగించే పనులను పరిశీలన చేయడం విగ్రహాల నిమజ్జనలకు సంబంధించి బారికేడ్లు, విధ్యుత్ దీపాలు ఏర్పాటు, అత్యవసర చికిత్సాలయం పనులను కమిషనర్ వెంకట గోపాల్ పరిశీలించారు. ఈ సమావేశానికి ఇందిరమ్మ ఇండ్ల కమిటి చైర్మన్ లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డి .ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బి. నరేందర్, మేనేజర్ సి.హెచ్. శ్రీనివాస్ గౌడ్, మహిపాల్ రెడ్డి, జూనియర్ అసిస్టెన్స్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన ఏఈ



✍ జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 29 :

తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా పెరుగుతున్న లోడు కారణంగా గ్రామంలో ప్రజలకు లో వోల్టేజ్ వలన ఇబ్బందులు ఉన్నందున జూనియర్ లైన్మెన్ సాయికుమార్ ఈ విషయాన్ని ఏ ఈ బిక్షపతి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించడానికి 25 కే.వి ట్రాన్స్ఫర్ ను మంజూరి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యుత్ ఏఈకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ రాజు, గ్రామస్తులు మహేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి ,మహేందర్, ప్రవీణ్ భాను పాల్గొన్నారు.

## ఎస్ ఎన్ ఎఫ్ ఇండియా లక్ష్మీ గణపతి ఆలయ ప్రారంభం



✍ జయభేరి, పరవాడ:

ఎస్ ఎన్ ఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ (జీఎన్ పి సి), పరవాడలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ దివ్య ప్రారంభాన్ని భక్తిపూర్వకంగా జరుపుకుంది. పవిత్ర శిఖర కలశ స్థాపనను కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కుమరేసన్ రాజేంద్రన్ శ్రద్ధాభక్తులతో నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పరవాడ సీఐ మల్లికార్జున రావు, ఎం ఏ ఎస్ ఆర్ ఎమ్ , రామ్‌కీ సి ఈ టి పి సి ఈ టీ పి ఐ ఓ సీ ఏ ల్ ప్రతినిధులు, ఎస్ ఎన్ ఎఫ్ ఇండియా ఉద్యోగులు, కాంట్రాక్ట్ వర్కర్లు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీ కెమిస్ట్రీ లెక్చరర్ అరెస్ట్

❝ 14 రోజుల రిమాండ్ అనకాపల్లి సబ్ జైలుకు తరలింపు

✍ జయభేరి, పరవాడ:




అనకాపల్లి జిల్లా పరిధిలోని పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తున్న గుత్తల శ్రీధర్, వయసు 56 సంవత్సరాలు పై ఒక విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నం. 223/2025 U/s 75(2) బిఎన్ఎస్ కింద కేసు 28082025 న నమోదు చేయబడిందని పరవాడ పోలీస్ స్టేషన్ సీ ఐ మల్లికార్జున రావు పత్రిక ప్రకటనలో తెలిపారు.

అదే విధంగా 2025 ఆగస్టు 23న మధ్యాహ్న సమయంలో, సంబంధిత లెక్చరర్ కళాశాల కెమిస్ట్రీ ల్యాబొరేటరీలో ఈ విద్యార్థినిని పిలిపించి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు విచారణలో తేలిందని బాధితురాలి ఫిర్యాదు, సహ విద్యార్థినుల వాంగ్మూలాలు, సాక్ష్యాల ఆధారంగా నిందితునిపై ఆరోపణలు నిర్ధారించబడ్డాయని అన్నారు అలాగే ఈ లెక్చరర్ పై అదే రోజు ఒక మైనర్ విద్యార్థినిపై లైంగిక దాడి నేరానికి సంబంధించి ఒక కేసు ఆల్రెడీ తేదీ 24.08 .2025 నమోదు అయి దర్యాప్తులో అరెస్టు చేయబడి నిందితుడిగా ఉన్నాడని అన్నారు. ప్రస్తుతం 28 తేదీ నమోదు అయిన రెండో కేసులో నిందితుడిని దర్యాప్తు అధికారి అయిన వుమెన్ ఎస్ఐ జీవ్స్ మహాలక్ష్మి అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరచమని అనకాపల్లి కోర్ట్ వారు 12.09.2025 వరకు రిమాండ్ విధించి అనకాపల్లి సబ్ జైలుకు తరలించారు అని పరవాడ ఇన్స్పెర్ ఆఫ్ పోలీస్ మల్లికార్జునరావు తెలిపారు.

## ఖర్చుగా మారిన రుషికొండ




✍ జయభేరి, విశాఖపట్టణం, ఆగస్టు 29 :

వైసీపీ ప్రభుత్వం రుషికొండలో నిర్మాణాలతో ప్రజా ధనాన్ని వృథా చేసిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. మాజీ సీఎం జగన్ నివాసం ఉండడానికి ఈ ప్యాలెస్ లాంటి నిర్మాణాలు కట్టారని, లోపల పెచ్చులు ఉడిపోతున్నాయి కొన్ని చోట్ల లీకేజ్ అవుతుందని కీలక విషయాలు వెల్లడించారు. రుషికొండపై వైసీపీ హయాంలో 7 బ్లాక్ లకి 4 మాత్రమే కట్టారని, 454 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. గతంలో కూటమి అధికారంలోకి తొలి రోజుల్లో టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు రుషికొండలో వైసీపీ హయాంలో జరిగిన నిర్మాణాలను పరిశీలించడం తెలిసిందే.జనసేన విస్తృతస్థాయి సమావేశాలు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రుషికొండ మీద నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గతంలో అవి నిర్మిస్తున్న సమయంలో వైసీపీ నేతలు మమ్మల్ని అందులోకి రానివ్వలేదు... ఎన్నో అడ్డంకులు సృష్టించారని గుర్తుచేసుకున్నారు. నిర్మాణాలలో రెండు బ్లాక్ లకి మాత్రమే 90 కోట్లు ఖర్చు చేశారు. ఒకదానికి 70 కోట్లు ఖర్చు చేశారు. మరో బ్లాక్ రూ.20 కోట్లతో కట్టారు. కానీ ఏడు బ్లాకులు కట్టాల్సి ఉండగా నాలుగు మాత్రమే పూర్తి చేశారు. కానీ 4 బ్లాకులకే ఏకంగా రూ.454 కోట్లు ఖర్చుచేయడంపై పవన్ కళ్యాణ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో రుషికొండ మీద రిసార్ట్స్ ఉన్నప్పుడు సంవత్సరానికి 7 కోట్ల వరకు ఆదాయం వచ్చేదని పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రస్తుతం సంవత్సరానికి కేవలం కరెంట్ బిల్లులకు 15 లక్షలు ఖర్చు, ఏడాదికి రూ.1.8 కోట్లు వ్యయం అవుతుందన్నారు. మిగతా విషయాలపై ఇంకా మాట్లాడనవసరం లేదని, ఇదివరకే జరగాల్సిన డ్యామేజ్ జరిగిందని కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే రుషికొండలోని ఈ నిర్మాణాలను టూరిజం కింద ఎలా వినియోగించాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణాన్ని దేనికోసం, ఎలా ఉపయోగించాలి అని ఆలోచన చేస్తున్నామన్నారు పవన్ కళ్యాణ్.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

❝ డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



✍ జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 29 :

షాద్ నగర్ పట్టణంలోని ఏబి కాంప్లెక్స్ లో డెంటల్ హాస్పిటల్ సద్గుణ, శివకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి సద్గుణ శివకృష్ణ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. షాద్ గర్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని, వైద్యంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరమేష్, రాజు నాయక్, గణేష్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అమర వీరుల స్ఫూర్తితో విద్యుత్ స్మార్ట్ మీటర్ల పై పోరాడుతాం

❝ సీపీఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు

✍ జయభేరి, పరవాడ:



విద్యుత్తు సంస్కరణలను వ్యతిరేకిస్తూ 2000 సంవత్సరంలో చలో హైదరాబాద్ నిర్వహించిన ప్రజలపై చంద్రబాబు ప్రభుత్వం పోలీసులు కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో బాలస్వామి, సత్తెనపల్లి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి ముగ్గురు యువకిశోరాలను అప్పటి ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని నేటికీ 25 సంవత్సరాలు అయిందిని వారు త్యాగాన్ని గుర్తు చేస్తూ శుక్రవారం లంకెలపాలెం జంక్షన్ లో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు విద్యుత్ సంస్కరణలపై పోరాడి ప్రజలపై భారాలు పడకుండా విజయం సాధించారు. నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మళ్ళీ విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి పేద, బడుగు బలహీన ,మధ్య తరగతి ప్రజలపై స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్తు చార్జీలు సర్దుబాటు చార్జీలు పేరుతో ప్రజలను మరింత దోపిడీ చేయడం కోసం స్మార్ట్ మీటర్లు పెడుతుంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండి అని లోకేష్ నినాదం ఇచ్చారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక షాపులకి స్మార్ట్ మీటర్లు పెట్టారు వీటిని వెంటనే ఉపసరించుకోవాలని లేదంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గని శెట్టి సత్యనారాయణ, అప్పారావు, వెంకట్రావు, గంగరాజు, రమణ, తదితరులు పాల్గొన్నారు.



# విశాల్‌ధన్సిక నిశ్చితార్థం

తమిళ నటుడు విశాల్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నారు. కథానాయిక ధన్సికతో ఆయన నిశ్చితార్థం శుక్రవారం చెన్నైలో జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను విశాల్ తన సోషల్‌మీడియా ఖాతాల్లో పంచుకున్నారు. తన జన్మదినం రోజే ఎంగేజ్‌మెంట్ జరగడం ఆనందంగా ఉందన్నారు. త్వరలో పెళ్లి తేదీని వెల్లడిస్తామని తెలిపారు. ధన్సికతో తన ప్రేమ బంధం గురించి విశాల్ కొద్దిరోజుల క్రితమే వెల్లడించారు.

ధన్సిక నటించిన 'యోగీ దా' చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన విశాల్.. అదే వేదికపై ధన్సికతో తన ప్రేమ వ్యవహారం గురించి తెలియజేశారు. కథానాయిక సాయిధన్సిక 'కబాలి' 'షికారు' 'దక్షిణ' 'అంతిమ తీర్పు' వంటి చిత్రాలతో ప్రేక్షకులకు సుపరిచితురాలైంది. ఇక ప్రస్తుతం విశాల్ 'మకుటం' అనే యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తున్నారు.

# దసరాకు కొత్త చిత్రం



బాలకృష్ణ 'అఖండ2 – తాండవం' చిత్రం సెప్టెంబర్ 27 విడుదల కానున్నట్టు గతంలో వార్తలొచ్చాయి. బాలకృష్ణ కూడా ఇటీవలే డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. దాంతో ఈ సినిమా వచ్చే 27న విడుదలవ్వడం పక్కా అని అభిమానులు భావించారు. అయితే.. ఇప్పటివరకూ ఈ సినిమా ప్రమోషన్స్ మేకర్స్ మొదలుపెట్టలేదు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం 'అఖండ2 – తాండవం' డిసెంబర్‌కు వాయిదా పడిందట. బాలయ్య బ్లాక్‌బస్టర్ 'అఖండ' 2021 డిసెంబర్ 2న విడుదలైంది.

దానికి సీక్వెల్‌గా రానున్న 'అఖండ2 తాండవం' కూడా డిసెంబర్ నెలలోనే రానుండటం విశేషం. ఇదిలావుంటే.. మరోవైపు తన నెక్ట్స్ ప్రాజెక్ట్ NBK111కి కూడా రంగం సిద్ధం చేస్తున్నారు బాలకృష్ణ. ఆయనకు బ్లాక్‌బాస్టర్ 'వీరసింహారెడ్డి'ని అందించిన మలినేని గోపీచంద్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రానికి వెంకట సతీశ్ కిలారు నిర్మాత. అక్టోబర్ 2న దసరాకు ఈ సినిమాను గ్రాండ్‌గా లాంచ్ చేసి, వచ్చే ఏడాది దసరా కానుకగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



# బిగ్ బాస్ క్రేజీ బ్యూటీ..


బిగ్ బాస్ గేమ్ షో ద్వారా చాలా మంది పాపులర్ అయ్యారు. అప్పటివరకు ఎవరికీ పెద్దగా తెలియని వారు కూడా ఈ షో తర్వాత చాలా పాపులర్ అయ్యారు. వారిలో హాట్ బ్యూటీ అశ్విని శ్రీ ఒకరు. బిగ్ బాస్ హౌస్‌లో తన ఆటతో పాటు గ్లామర్ పరంగాను ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అశ్విని. ఇక ఈ ముద్దుగుమ్మ బిగ్ బాస్ హౌస్ లోకి రాక ముందు ఎక్కువ మందికి తెలియదు. ఆమె పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలోనూ అశ్విని నటించింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఆ సినిమా మరేదో కాదు. సరిలేరు నీకెవ్వరు. మహేష్ బాబు హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో హీరోయిన్ గా రష్మిక నటించింది. అయితే రష్మిక అక్క పాత్రలో అశ్విని నటించింది. రష్మిక పెద్దక్క పాత్రలో హరితేజ నటించగా.. రెండో అక్కగా నటించింది అశ్విని శ్రీ. ఈ సినిమాలో ట్రైన్ ఎపిసోడ్ హైలైట్ అనే చెప్పాలి. ఆ సీన్ లో అశ్విని కనిపిస్తుంది. ఈ విషయాన్నీ చాలా మంది నోటీస్ చేసి ఉండరు. ఇప్పుడు అశ్విని బిగ్ బాస్ పుణ్యమా అని క్రేజ్ తెచ్చుకోవడంతో ఆమె నటించిన సినిమా సీన్స్ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. క్రేజీ ఫోటోలు, వీడియోలతో కుర్రకారును కవ్విస్తుంది అశ్విని.



# కుర్రాళ్లను క్లీన్ బౌల్డ్

వీర సింహారెడ్డి సినిమాలో తన నటనతో పాటు అందంతోనూ అలరించింది హనీ రోజ్. అయితే వీరసింహారెడ్డి ఆమె ఫస్ట్ తెలుగు సినిమా కాదు. ఈ వర్షం సాక్షిగా అనే మూవీతో 2014 ఆమె తెలుగు ఆడియెన్స్‌ను పలకరించినా.. ఆ సినిమా అంతగా క్లిక్ అవ్వలేదు. అయితే బాలయ్య సినిమా తర్వాత ఈ చిన్నది తెలుగులో మరో సినిమాలో కనిపించలేదు. చాలా రోజుల తర్వాత హనీ రాచెల్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా మలయాళంతో పాటు పలు భాషల్లోనూ విడుదల కానుంది. ఇక సోషల్ మీడియాలో హనీ రోజ్ ఎంత యాక్టివ్. ఎప్పటికప్పుడు ఫోటోలు పెడుతూ కుర్రాళ్లను కవ్విస్తూ ఉంటుంది. మూవీస్ కంటే షాపింగ్ మాల్స్ ఓపినింగ్స్ తోనే ప్రస్తుతం ఎక్కువగా గడిపేస్తుంది హనీరోజ్. తెలుగులో వీరసింహారెడ్డి సినిమా చేసిన ఈ అమ్మడు ఇప్పుడు కనిపించకుండా పోయింది. సోషల్ మీడియాలో హనీ రోజ్ షేర్ చేసే ఫోటోలకు కుర్రాళ్లలో విపరీతమైన క్రేజ్ ఉంది. తాజాగా ఈ బ్యూటీ పంచుకున్న ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. చీరకట్టులో కుర్రాళ్ళ గుండె గుల్ల చేస్తుంది హనీరోజ్.

# మహేష్ బాబు మరీ ఇంత సెన్సిటివ్‌నా... ఆయన వల్ల ఏకంగా రూ.2 కోట్ల నష్టం



దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి మరియు సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం SSMB29 పై గ్లోబల్‌గా ఆసక్తి నెలకొంది. 'ఆర్‌ఆర్‌ఆర్'తో ఆస్కార్ దాకా వెళ్లిన రాజమౌళి, ఈసారి దానిని మించి సినిమా తెరకెక్కిస్తున్నాడు. అడవుల నేపథ్యంలో ఒక ఫారెస్ట్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ప్రస్తుతం సౌతాఫ్రికా అడవుల్లో షూటింగ్ జరుపుకుంటోంది. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ షెడ్యూల్ పూర్తయ్యాక, యూనిట్ హైదరాబాద్‌కు తిరిగి రానుంది. ఈ చిత్రానికి సంబంధించి అధికారిక అప్డేట్స్ ఇంకా రాకపోయినప్పటికీ, ఫ్యాన్స్ ఎక్స్‌పెక్టేషన్స్ రోజు రోజుకి పెరుగుతూ పోతున్నాయి. మహేశ్‌బాబు పుట్టినరోజు (ఆగస్ట్ 9)ను టార్గెట్ చేస్తూ, రాజమౌళి ఓ భారీ సర్‌ప్రైజ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో 'GlobeTrotter' హ్యాష్‌ట్యాగ్‌తో ఓ ఫోటో విడుదల చేసి, నవంబర్‌లో ప్రీలుక్ రిలీజ్ చేసే యోచనలో ఉన్నారు. ఇదిలా ఉంటే, తాజాగా వచ్చిన వార్తల ప్రకారం ఈ సినిమాకు సంబంధించిన విషయం చర్చనీయాంశంగా మారింది. సౌతాఫ్రికా షెడ్యూల్‌కు ముందు, మేకర్స్ హైదరాబాద్ రామోజీ ఫిల్మ్‌సిటీలో ఒక చెరువు సమీపంలో భారీ ఓపెన్ సెటప్‌ను వేయించారు. కానీ అక్కడికి మహేశ్‌బాబు వచ్చిన తర్వాత కేవలం అరగంట ఉండగానే, "ఇక్కడ చాలా వేడిగా ఉంది, నేను షూటింగ్ చేయలేను" అని వెళ్లిపోయారని టాక్. దాంతో ఆ సెట్ వృథా అయి, నిర్మాతలకు రూ.2 కోట్ల వరకు నష్టం వచ్చినట్టు సమాచారం. మహేశ్‌బాబు చాలా సెన్సిటివ్ నేచర్ కలిగిన వ్యక్తి. కాస్త ఎక్కువ కారం తిన్నా, ఎండలో కొంతసేపు ఉన్నా తట్టుకోలేరట. గతంలో శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో వచ్చిన బ్రహ్మోత్సవం మూవీ సమయంలోనూ ఇలానే ఓ ఔట్‌డోర్ సెట్లో షూటింగ్ ఆయన తిరస్కరించగా, ఆ లొకేషన్‌ను ఇన్‌డోర్ సెటుగా మార్చి షూట్ చేశారు. ఇప్పుడు అదే తరహా పరిస్థితి SSMB29 విషయంలోనూ ఎదురైనట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం మహేశ్‌బాబు, ప్రియాంక చోప్రా మరియు ఇతర కీలక పాత్రధారులపై సౌతాఫ్రికాలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఇదే ప్రధాన షెడ్యూల్ అని భావిస్తున్నారు. ఈ మూవీ విజువల్ గ్రాండియర్ గా ప్రేక్షకులకి థ్రిల్ అందిస్తుంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com